తెలుగు దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 28 | మార్చి | 2024 | పేజీలు : 8




## పెంబర్తి చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన సిపి



2 లో

## పాత కాపులే ఊహకందని
# వ్యూహ రచన



డోర్నకల్ మార్చి 27,మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి జిల్లాలో పార్లమెంటు ఎన్నికల అగ్గి రాజుకుంది.పార్లమెంటు ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. పాత కాపుల ఊహకందని వ్యూహారచనతో అభ్యర్థుల ఒకరిపైనొకరు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు.సమయం ఉందని సైలెంట్ గా ముఖ్య లీడర్స్ ప్రసన్నం కై అభ్యర్థులు పడిగాపులు కాస్తున్నారు. ఓట్ల వరద పారిచ్చేందుకు పరితపిస్తున్నారు. ఇప్పటినుండే నేతలు రెడీ అవుతున్నారు. అధికార పార్టీ సీట్ల ప్రకటన తర్వాత జోష్ మరింత పెరగడంతో ప్రతిపక్ష నేతలు గప్ చుప్ గా కలియ తిరుగుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కవిత ఆయా పార్టీలలోని మిగతా 2లో..

- ఉమ్మడి జిల్లాల్లో రాజుకున్న అగ్గి
- సమయం ఉందిగా.......
- అంతా ష్.........గప్ చుప్
- ముఖ్య నేతల ప్రసన్నవదనం
- అభ్యర్థుల పడిగాపుల ధ్యానం
- ముచ్చటగా మూడోసారి బలరాం బరిలో
- కవిత సీతారాం రెండో సారి
- ముగ్గురికి గెలుపుపై భారీ ఆశలు
- శ్రేయోభిలాషులు ,
- గల్లీ లీడర్లతో మంతనాలు
- ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత
- సెల్ఫ్ క్యాడర్ కవితకు
- కలిసి వచ్చే అవకాశం
- అధికారమే బలంగా భావిస్తున్న బలరాం
- ఉద్యమ సుపరిచితుల మద్దతు
- కూడగడుతున్న సీతారాం

---

## తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

2 లో





## ఈ- సేవా కేంద్రం ద్వారా
# కేసుల సమాచారం

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్.డి వై. చంద్రచూడ్

### జిల్లా కోర్టులో ఈ సేవా కేంద్రం ప్రారంభం

మహబూబాబాద్ ప్రతినిధి,మార్చి27,మేజర్ న్యూస్ (సూర్య): ఈ- సేవా కేంద్రం ద్వారా కేసుకు సంబంధించిన పూర్తి సమాచార వివరాలు తెలుసుకోవొచ్చని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్.డి వై. చంద్రచూడ్ అన్నారు మిగతా 2లో..



### పాత కాపులే ఊహకందని

# వ్యూహ రచన

మొదటి పేజీ తరువాయి..

శ్రేయోభిలాషులమద్దతుకూడగడుతున్నా,స్వంత పార్టీ లోజంపింగ్ జపాంగ్లతో మాళోత్ కవిత సతమతమవుతున్నారు. సెల్ఫ్ క్యాడర్ బలం గా ఉండటంతో కవితకు కలిసి వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ రాష్ట్రంలో అనూహ్య విజయాన్ని అ చేజిక్కించుకుని అధికారబలంతో జోష్ మీదున్నక్యాడర్ ,సమయంఉందిగా తొందరేముం దంటూనే ముఖ్యులను సంప్రదిస్తున్నారు.దేశం లో హ్యాట్రిక్ విజయం దిశగా అడుగులు వేస్తున్న బిజెపి పార్టీ మానుకోట పార్లమెంటు అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ ప్రొఫెసర్ గా,మలిదశ ఉద్యమ కారునిగా,ఒక సారి ఎంపిగా చేసిన అనుభవం తో ఉద్యమ సుపరిచితుల మద్దతు కూడగడుతూ ఆయా నియోజకవర్గాల్లోని ఆయా పార్టీల అసమ్మతి లీడర్ల మద్దతు కూడగడుతున్నారు.ఏది ఏమైనప్పటికీ ఈ సారి గెలిచి తీరాలని ముగ్గురు ధీమా తో ఉన్నారు.

## పెంబర్తి చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన సిపి



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 27 ,మేజర్ న్యూస్: లోకసభ ఎన్నికలను పురస్కరించుకొని బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీలు చేశారు. జనగామ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనగామ జిల్లా సరిహద్దు అయిన పెంబర్తి ఎన్నికల చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ సిబ్బంది నిర్వహిస్తున్న తనిఖీ తీరు పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు , చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తనిఖీ సమయాల్లో ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. అలాగే వారికి ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా జాగ్రత్త పడాలని, అదే సమయంలో అప్రమత్తం గా విధులు నిర్వహించాలని సిపి భద్రత సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో జనగామ ఇన్స్ స్పెక్టర్ రఘు పాల్గొన్నారు.

## దొమ్మటి సాంబయ్యకే వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలి

### జిల్లెల ప్రశాంత్



పరకాల, మార్చి 27, సూర్య న్యూస్: అధికార కాంగ్రెస్ పార్టీలో వరంగల్ పార్లమెంట్ స్థానం ఆసక్తికర చర్చగా నెలకొన్న తరుణం లో పోరాటాల పురిటిగడ్డ వరంగల్ పార్లమెంట్ స్థానం ఇప్పుడు హాట్ ఫేవరెట్గా మారింది. ఎస్సీ రిజర్వ్డ్ కేటాయించిన ఈ స్థానం నుండి పోటీ కోసం పలువు రు కీలక నేతలు పోటీ పడుతున్నారు. ఇప్పటికే అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకుని ఒక్క ఛాన్స్ అని వేడుకుంటున్నారు ఆశావాహులు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నేతలు గెలుపు వ్యూహాల్లో నిమగ్నమయ్యాయి. ఎస్సీ రిజర్వుడు వరంగల్ ఎంపీ టిక్కెట్ కోసం ఆరాటపడుతున్న ఆ నేతల లో దొమ్మటి సాంబయ్యకే టికెట్ ఇవ్వాలని దామెర మండలం పులుకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లెల ప్రశాంత్ డిమాండ్ చేశారు. వరంగల్ లోక్ సభ ఎంపీ టికెట్ కు సాంబయ్య పేరు అధిష్టానం పరిశీలించాలని వేడుకున్నారు. వరంగల్ నుండి బలమైన నేతను బరిలో దింపి వరంగల్ లోక్ సభ ఎన్నికల అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కృషి ఉన్నా ఆ బలమైన దళిత నేత దొమ్మటి సాంబయ్య అని అన్నారు. వివిధ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఆ స్థానంలో పోటీ చేసిన వ్యక్తి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి దొమ్మటి సాంబయ్య అని కొనియాడారు ప్రజాబలం కలిగిన నేతలలో ఒకరైన దొమ్మటి కాబట్టి రాబోయే ఎన్నికల్లో బరిలోకి సాంబయ్య ను దింపేందుకు రాష్ట్ర రాజకీయ పార్టీల్లో మేధోమథనం చేయాలని డిమాండ్ చేశారు.

### ఈ- సేవా కేంద్రం ద్వారా

# కేసుల సమాచారం

మొదటి పేజీ తరువాయి..

మహబూబాబాద్ జిల్లా కోర్టులో ఈ సేవా కేంద్రాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్.డి వై. చంద్రచూడ్ చే వర్చువల్ విధానం ద్వారా బుధవారం సాయంత్రం 5-45 నిమిషాలకు ప్రారంభోత్సవం చేసిఆయన మాట్లాడారు. ఈ- సేవా కేంద్రం ద్వారా కేసు యొక్క స్థితిగతులు, కేసుకు సంబంధించిన పూర్తి సమాచార వివరాలను సర్టిఫై కాపీలను పొందవచ్చు న్నారు. న్యాయవ్యవస్థలోని (12) రకాల పౌర సేవలను అత్యంత వేగంగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఈ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి కె. మౌనిక, అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డి .వెంకటస్వామి, ప్రభుత్వా న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు సురేష్ రెడ్డి, రవికుమార్, నగేష్ , స్పెషల్ ఫోక్సో కోర్టు పిపి పద్మాకర్ రెడ్డి, ఏజిపి ఆనంద్ కుమార్, కోర్టు సిబ్బంది మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు








## నూతన సబ్ రిజిస్టర్‌ని కలిసిన జాతీయమాల మహానాడు జాతీయ కార్యదర్శి



నెల్లికుదురు మార్చి 27 మేజర్ న్యూస్(సూర్య) మహబూబాబాద్ నూతన సబ్ రిజిస్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సుజాత నిబుధవారం జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉమ్మడి జిల్లా సబ్ రిజిస్టర్ హరికోట్ల రవిసమక్షంలో సుజాతకి బహుకరించారు.సబ్ రిజిస్టర్ బాధ్యతలు విజయవంతంగా చేపట్టాలని శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంటజాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లిసుధాకర్ ,మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కందుకూరి వెంకటాద్రి మండల అధ్యక్షులు కారంప్రశాంత్,మాల మహానాడునాయకులు తదితరులు ఉన్నారు.




### తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా

## పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 27 ,మేజర్ న్యూస్: గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో తాగునీటికి సంబంధించి సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా వివిధ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాకు చెందిన అన్ని మండలాల్లోని గ్రామాల్లో తాగునీటి సరఫరా కి సంబంధించి బోర్లు, చేతి పంపులు, మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు, మిషన్ భగీరథ నీటి సరఫరా, తదితర అంశాలపై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సరఫరాకు సంబంధించి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటి సరఫరాకు ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే సత్వరమే పరిష్కరించే విధంగా అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటి సరఫరాకు సంబంధించి పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ డీఈలు ఇ. సునీత, శ్వేత, చంద్రు నాయక్, జీవన్ ప్రకాష్, శ్రీనివాస్, జిల్లాలోని మండలాల ఏఈలు పాల్గొన్నారు.

# శ్రీ నాగులమ్మకు ప్రత్యేక అభిషేకాలు

## నిర్వహించిన ప్రధాన పూజారి రామకృష్ణ స్వామీజీ

మంగపేట, మార్చి 27, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామం లో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ లో భాగం గా రెండోవ రోజైన బుధవారం ఉదయం శ్రీనాగులమ్మ మూల విరాట్ కు బాడిశ రామకృష్ణ స్వామీజీ పూజలు నిర్వహించి,వివిధ దళాలతో, పుష్పాల తో ,పసుపు,కుంకుమ,తేనె మరియు గోదావరి పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం లో ఉన్న సమ్మక్క సారక్క ,పగిడిద్దరాజు, ఘడికమారాజు,ఎర్రమ్మ,కంఖ నాగుల గద్దెల వద్ద పూజారులు , వడ్డెలు డోలు వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ నాగులమ్మ అమ్మవారికి సంబంధించిన ఏల్పుల జెండాలను అలంకరించి, ధూపాన్ని వేసి, జలకం పూజారి మడకం లక్ష్మయ్య జలకం జల్లుతూ పూజలు నిర్వహించారు. అంతకు ముందు రోజు రాత్రి 3 గంటల సమయం లో(తెల్లవారితే బుధవారం) మండే మెలుగు కార్యక్రమాన్ని పూజారులు వడ్డెలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యం లో నిర్వహించగా, పూజారులు , వడ్డెలు బాడిశ నాగరమేష్, మడకం లక్ష్మయ్య, సోడి సత్యం , మూయబోయిన శివ, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కోర్స శ్రీకాంత్, చౌలం భవానీ, కట్టం సమ్మక్క,తుర్స చిన్నాబ్బాయి,సోడి శ్రీను,ఇర్ప



రామకృష్ణ,కొమరం ధనలక్ష్మి,కొమరం పాపరావు,ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి,మడకం రాజేశ్వర్ రావు,కోర్స ముసలయ్య,కారం సాంబయ్య,మడకం రమేష్,కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు





## ట్రాక్టర్ బోల్తాపడి కూలీలకు గాయాలు

కన్నాయిగూడెం, మార్చి 27, (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయి గూడెం మూల మలుపు వద్ద ట్రాక్టర్ బోల్తా పడటంతో వ్యవసాయ కూలీలకు తీవ్రగా





యాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుట్టాయి గూడెం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మిర్చి ఏరివేత పనులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో బుట్టాయిగూడెం మూలమలుపు వద్ద డ్రైవర్ అతివేగంతో రావడం ట్రాక్టర్ ట్రాలీ బోల్తా కొట్టడం జరిగిందన్నారు. దీంతో గమనించిన స్థానికులు హుటాహుటిన క్షతగాత్రులను అత్యవసర వైద్యం నిమిత్తం 108 సహాయంతో ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. డ్రైవర్ అతివేగంతోనే ప్రమాదం జరిగిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.మండలంలోని తుపాకులగూడెం, లక్ష్మీపురం, రాజన్నపేట, గూర్రేవుల, కన్నాయిగూడెం, ముప్పనపల్లి, బుట్టాయిగూడెం, ఏటూరు, సింగారం, చింతగూడెం గ్రామాల్లో మిర్చి ఏరివేతకు వ్యవసాయ కూలీలను ట్రాక్టర్లు, టాటా మ్యాజిక్, ఆటోలల్లో సామర్థ్యానికి మించి, మోటార్ వాహన చట్టాలను అతిక్రమించి కూలీలను తరలించడం జరుగుతుందని మండల వ్యాప్తంగా బలంగా వినిపిస్తుంది. ప్రమాదం జరిగినప్పుడే చర్యలు తీసుకోవడం కాకుండా సామర్థ్యానికి మించి కూలీలను తరలించకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

## ఓటు ప్రాధాన్యత పై అవగాహన అవసరం

### జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి

### మెప్మా కార్యాలయం లో స్వీప్ -2024 పై అవగాహన కార్యక్రమం




వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 27 మేజర్ న్యూస్ (సూర్య) ఓటు ప్రాధాన్యత పై అవగాహన అవసరం అని జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో గల మెప్మా కార్యాలయం లో తెలుగ ంతల్లి పట్టణ సమాఖ్య సభ్యులకు ఓటు చైతన్యం పై నిర్వహించిన స్వీప్ -2024(సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమానికి నోడల్ అధికారి ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ సాధారణ లోక్ సభ ఎన్నికల నేపద్యం లో స్వీప్-2024 కార్యక్రమం ద్వారా ఓటు హక్కు వినియోగం పై చైతన్యం కల్పిస్తున్నామని, రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి పట్టణ సమాఖ్య ల సహకారం అవసరం అని, 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు కావాలని ఇందుకోసం సభ్యులు ప్రత్యేక శ్రద్ద వహించాలని, ఓటు నమోదు క్రమం లో అందజేసే ఎపిక్ కార్డ్ గుర్తింపు కార్డ్ గానే కాకుండా వివిధ సంక్షేమ పథకాలను పొందడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తం గా 18 సం.లు నిండిన యువత సుమారు 19 వేల మంది ఉన్నారని, కానీ ఇప్పటి వరకు సుమారు 3 వేల మంది మాత్రమే ఓటరు గా నమోదు చేసుకున్నారని, పూర్తి స్థాయి లో ఓటరు గా నమోదు చేసుకునేలా ప్రోత్సహించి పోలింగ్ శాతం పెంపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.అనంతరం పట్టణ సమాఖ్య సభ్యులచే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, టి ఎం సి రమేష్, యు ఐ బి బ్యాంక్ మేనేజర్ సంజీవ్, సి ఓ లు రజిత, రమా, నాగరాజు, ప్రవీణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## కాంతల సోమిరెడ్డి ఉద్యోగ విరమణ సన్మానం

తొర్రూరు మార్చి 27 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణానికి చెందిన కాంతల. సోమిరెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో ఉపాధ్యాయ పదవికి వన్నె తెచ్చినారని కంటాయ పాలెం ప్రధానోపాధ్యాయులు తండ. ప్రభాకర్ అన్నారు.. 27 సంవత్సరములుగా ఎంత ఎందరో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా రేపటి పౌరులుగా తీర్చి దిద్దిన ఉపాధ్యాయుడు కాంతల సోమిరెడ్డి. కాంతల సోమిరెడ్డికి సహ ఉపాధ్యాయులు విద్యార్థులు నూతన వస్త్రములు ,శాలువా కప్పి మేమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించినారు. సన్మాన కార్యక్రమంలో సోమిరెడ్డి తన అనుభవాలను తొటి ఉపాధ్యాయులు తొ పంచుకున్నారు. కార్యక్రమంలో అమపురం పి. హెచ్. జి .ఎం. తుమ్మ..వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కరుణాసాగర్ (రిటైర్డ్) డి. కల్పన, జయప్రద, జనార్ధన్ ,అశోక్ సువర్ణ , సుధాకర్, శ్రీనివాస్ ,ఎం .రమేష్, సురేందర్ నాగరాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఏడీసీగా పదోన్నతి పొందిన మంచిక మల్లికార్జున్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఆర్టీసీ ఏడీసీ (అసిస్టెంట్ డిపో కంట్రోలర్) గా మండలంలోని పాత ముగ్ధంపురం గ్రామానికి చెందిన సీనియర్ కండక్టర్ మంచిక మల్లికార్జున్ పదోన్నతి పొందారు. 1990 బ్యాచ్ కు చెందిన మల్లికార్జున్ నర్సంపేట డిపో సీనియర్ కండక్టర్ గా పని చేస్తుండగా ఏడీసీగా పదోన్నతి లభించింది. ఇటీవల వరంగల్ రీజినల్ ఆర్టీసీ అధికారులు పదోన్నతులు కల్పించారు. ఇందులో భాగంగా మల్లిఖార్జున్ కు అసిస్టెంట్ డిపో కంట్రోలర్ గా పదోన్నతి లభించింది. ప్రస్తుతం శిక్షణ పూర్తికాగానే భూపాలపల్లి డిపోకి బదిలీపై వెళ్ళనున్నారు. చెన్నారావుపేట మండలం పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన మల్లిఖార్జున్ ఆర్టీసీలో కండక్టర్ గా మొట్ట మొదట 1990 ఏప్రిల్ లో నర్సంపేట డిపోలో చేరారు. 1992లో మహబూబాబాద్ డిపో, 93లో హనుమకొండ లోకల్ డిపోలో పని చేశారు. 1993లో క్రమబద్ధీకరణ అయిన పిమ్మట 1994 లో తిరిగి నర్సంపేట డిపోకి వచ్చి నేటికి 2024 వరకు ఏకధాటిగా 30 సంవత్సరాలు ఆర్టీసీలో సుదీర్ఘంగా పని చేసి అందరి మెప్పు పొందారు. మల్లికార్జున్ కు అసిస్టెంట్ డిపో కంట్రోలర్ పదోన్నతి పొందడంతో గ్రామస్తులు, పలువురు ఆయనను అభినందించారు.

## చెట్టుకు ఉరేసుకొని వృద్ధుడు ఆత్మహత్య



కాటారం, మార్చ్ 27, మేజర్ సూర్య న్యూస్: ఉరేసుకొని ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కాటారం మండలం ఒడిపిలవాంచ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం ఒడిపిలవంచ గ్రామానికి చెందిన మొన్న వెంకటస్వామి (70) మంగళవారం రాత్రి సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయాడు కుటుంబ సభ్యులు ఇంట్లో వెతికినా కనిపించ లేదు. ఉదయం గ్రామంలో వెతకగా ఇంటికి కొద్ది దూరంలో ఉన్న చింత చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందారు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల సంఘటన స్థలాన్ని చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహాదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మద్యం సేవించిన ఇద్దరు వాహనదారులకు జైలు

వరంగల్ లీగల్ మార్చ్ 27: మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనం నడిపిన వంకుడోతూ కిషన్, డి.హనుమంతు లకు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ ఇక్కడి ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి కే. విద్యాసాగర్ రావు బుధవారం తీర్పు వెలువరించారు. అనంతరం సదరు వ్యక్తులను పోలీసులు మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించారు. కాజీపేట ట్రాఫిక్ సిఐ పి.నాగబాబు ఆధ్వర్యం లోని ట్రాఫిక్ పోలీసులు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో సోమ, మంగళ వారాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు దొరికి పోయారు. శ్వాస పరీక్షలో మోతాదుకు మించి మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం, కేసు నమోదు చేసిన పోలీసులు సదరు వ్యక్తులను బుధవారం కోర్టులో న్యాయ మూర్తి ముందు హాజరు పరిచారు.అలాగే మోటారు వాహన చట్టం నియమ,నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న మరో 22 మంది వాహనదారులకు న్యాయమూర్తి 34,300/- రూపాయల జరిమానా విధించారు.కాజీపేట ట్రాఫిక్ కోర్టు కానిస్టేబుల్ బి.కుమార్ సదరు వ్యక్తులను కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు.

# కన్నాయిగూడెంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

### క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి
### కన్నాయిగూడెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్




కన్నాయిగూడెం, మార్చి 27, (మేజర్ న్యూస్ సూర్య): బుధవారం రోజున కన్నాయిగూడెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కన్నాయిగూడెం వైద్య సిబ్బందిచే ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ తీయడం జరిగింది. ఈ యొక్క ర్యాలీని వైద్యాధికారి డాక్టర్ అభినవ్ ప్రారంభించారు.ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ఉద్దేశించి వైద్యాధికారి డాక్టర్ అభినవ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి రెండు వారాలకు పైబడి దగ్గు రావడం, దగ్గినప్పుడు చాతిలో నొప్పి రావడం, దగ్గినప్పుడు తెమడతో పాటుగా రక్తపు చారలు రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, మలబద్ధకం, సాయంత్రం పూట జ్వరం రావడం, రాత్రులందు చెమటలు పట్టి బట్టలు తడవడం, వంటి మొదలగు లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఈ యొక్క లక్షణాలు ఎవరికైనా కనిపించినప్పుడు వెంటనే వారి సమీపంలోని ఆశా కార్యకర్తకు గాని,ఏఎన్ఎంకి గాని తెలియ చేసినట్లయితే, తెల్లవారుజామున మొదటి ఉమ్మి తెమడ పరీక్షతో వ్యాధి నిర్ధారణకు రావాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్లో పరీక్ష చేయడం జరుగుతుందని ,నిర్ధారణ అయిన తర్వాత వారు ఇంటి వద్దనే ఉండి పూర్తి చికిత్స ఉచితంగా ప్రభుత్వం ద్వారా అందించబడుతుందని తెలిపారు. క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. క్షయ వ్యాధి ప్రభుత్వం ద్వారా ఇచ్చిన మందులతో పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారు దగ్గినప్పుడు తుమ్మినప్పుడు నోటికి రుమాల్ అడ్డం పెట్టుకోవాలని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయకూడదని తెలిపారు. పోషకాహారం తీసుకోవాలని మాంసకృత్తులు ఉన్న ఆహార పదార్థాలు తీసుకున్నట్లయితే త్వరగా జబ్బు నుండి విముక్తులు అవుతారని తెలిపారు. వేసుకునే మందులు క్రమ పద్ధతిలో కోర్సు పూర్తయ్యే వరకు వేసుకోవాలని మధ్యలో ఆపకూడదని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తుల పట్ల మనము వారికి అవగాహన కల్పించాలని, ఈ బాధ్యత మనందరిని అధికారులు,అనధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రమణకుమారి, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ ,భాస్కర్, ఏఎన్ఎంలు లతా, కవిత మొదలగు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, మార్చ్ 27, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అందే సత్యనారాయణ భార్య సునీత బుధవారం అనారోగ్యంతో నిమ్స్ హాస్పటల్ లో మృతి చెందారు. సునీత పార్థివ దేహానికి మంత్రి శ్రీధర్ బాబు. పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్

మహబూబాబాద్, రూరల్, మార్చి 27, మేజర్ న్యూస్ (సూర్య): ఈరోజు మహబూబాబాద్ పట్టణంలోనీ ఏ బి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి చెన్నూరు విజయలక్ష్మి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ వారితోపాటు యువజన కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ నాయకులు సీనియర్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# వాజేడు వెంకటాపురం మండలాలను భద్రాచలం డివిజన్‌లో విలియం చేయాలి

### జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి

వెంకటాపురం నూగూరు మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: వెంకటాపురం వాజేడు మండలాలనుఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గం లో విలియం చేయాలని జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారువెంకటాపురం మండలం నూగూరు గ్రామంలో జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి పాల్గొని మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గం లోని ఈ రెండు మండలాలను విలియం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వాజేడు వెంకటాపురం మండల ఆదివాసులను విభజించి పాలించిందని ఆయన అన్నారు.గత ప్రభుత్వం ఆదివాసులను ముక్కలు చెక్కలుగా విభజించి ఆదివాసులకు తీరని అన్యాయం చేశారని,షెడ్యూల్ ఏరియాను విభజించే హక్కు ఏ రాజకీయ పార్టీ నాయకులకు లేదని ఐదో షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీలను విభజించాలంటే గవర్నర్ ఆమోదించాలని, గవర్నర్ ఆమోదం లేకుండా రాజకీయ పార్టీల ఓటు బ్యాంకు కోసం పనిచేస్తే మాత్రం ఏజెన్సీ ప్రాంతాలకు ఏ రాజకీయ పార్టీలను రాకుండా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.నిజంగా ఆదివాసీలపై ప్రేమ ఉంటే రాజకీయ పార్టీ నాయకులు వెంకటాపురం మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఇంతవరకు ఎందుకు రాలేదని రాజకీయ పార్టీలను సూటిగా ప్రశ్నించారు.,ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల కోసం యువత ఏ అవసరం ఎంతైనా ఉందని, అన్నారు సిబ్బందిమహబూబాబాద్ ఎంపీ పార్లమెంటు సీటును రాజకీయ పార్టీలకు దమ్ముంటే ఆదివాసి సంఘాల నుండి



ప్రకటించాలని లేదంటే ఏ రాజకీయ పార్టీలు ఆదివాసిగూడలోకి వచ్చి ఆదివాసి ఓట్లను అడిగే నైతిక హక్కు ఏ రాజకీయ పార్టీలకు లేదని ఆయన ముక్తకంఠంతో అన్నారు ఈ సమావేశంలో.ములుగు జిల్లా ఉపాధ్యక్షులు చింత మోహన్,ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, కార్యదర్శి మట్టి రమేష్,మండల నాయకులు కారం రాజబాబు, నవీన్, సంతోష్ ,చంటి,సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, రూరల్, మార్చి 27, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వం సూచించిన గడువులోగా (సీఎంఆర్) కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాలను పూర్తి చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్బుధవారం నాడు, కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలపై, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్,23-24, సంవత్సరం లక్ష్యం 38.039 మెట్రిక్ టన్నులనీ ఈ లక్ష్యాలను ప్రభుత్వ సూచించిన గడువులోగా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత మిల్లర్లను ఆదేశించారు లేని పక్షంలో సంబంధిత మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఏప్రిల్ ఒకటి నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అందులో భాగంగానే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు.జిల్లాలో (185) సెంటర్లు, ప్రాథమిక





వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో (125) ఐకెపి ఆధ్వర్యంలో (49) జీసిసి ఆధ్వర్యంలో (7) తదితర (4) కేంద్రాలను ఏప్రిల్ 1వ తేదీన ఏర్పాటు చేయడం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని, సంబంధిత కేంద్రాలలో మౌలిక వసతులు విద్యుత్ సరఫరా, టాయిలెట్స్, టార్పాలిన్, ప్యాడి క్లీనర్స్, గన్ని సంచులు, వేయింగ్ మిషన్, తదితరు సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వం సూచించిన తేమశాతం మేరకు మ్యాచ్చర్, చూసి ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆకాల వర్షాల కారణంగా పంట ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాల న్నారు. ప్రస్తుతం ఎన్నికల నియమ నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ నాయకుల ద్వారా ప్రారంభోత్సవాలు చేయకూడదని, సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు ప్రతి కేంద్రంలో వ్యవసాయ శాఖ, ఐకెపి, సహకార శాఖ, హార్టికల్చర్, సంబంధిత అధికారులు, బృందంగా ఏర్పడి కొనుగోలు చేయాలని అన్నారు.కొనుగోలు చేయుటలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, వ్యవసాయ శాఖ అధికారి హరి ప్రసాద్, డీఎస్ఓ రాజేందర్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్ఓ మరియన్న, మిల్లర్లు వెంకటేశ్వర్లు, తదితర సంబంధిత పాల్గొన్నారు

# ఉప్పరపల్లి- దీక్షకుంట్లకు వెళ్లే రోడ్డుపై

# బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



### తెలంగాణ రైతు కూలీ సంఘం

### జిల్లా నాయకులు అందె లక్ష్మీనారాయణ

### తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పనుల పరిశీలన

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామం నుండి దీక్షకుంట్లకు వెళ్లే రోడ్డు పై బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా నాయకులు అందె లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రైతు కూలీ సంఘం ప్రతినిధుల బృందం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మండలంలోని ఉప్పరపల్లి గ్రామం నుండి దీక్ష కుంట్లకు వెళ్ళు రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరయ్యాయన్నారు. ఉప్పరపల్లి గ్రామం చివరలో చెరువు నుండి వచ్చే వరద నీరుమూలంగా రోడ్డుకు వేసిన పైపులు సరిపడలేనందున రోడ్డు ప్రతి సంవత్సరము కోతకు గురికావడం జరుగుతుందన్నారు.దీని మూలంగా ఉప్పరపల్లి నుండి దీక్షకుంట్లకు వెళ్ళు ప్రజలకు అటువైపు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు నిరంతరం ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి మళ్లీ యధావిధిగా తక్కువ పైపులు వేసి రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దీని మూలంగా మళ్ళీ రోడ్డు తెగి పోయే ప్రమాదం ఉందని కావున సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేయాలని అటు వెళ్లే ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు అందె మార్కండేయ, చింతకింది ఐలయ్య, చింతకింది వీరన్న, రెడ్డబోయిన గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వీసు టీచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

### ఎస్టియు ములుగు జిల్లా శాఖ





ములుగు సూర్యప్రతినిధి మార్చి 27 (మేజర్ న్యూస్): సర్వీసులో ఉన్న టీచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్టియు ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శిరప సతీష్ కుమార్, ఎల్ల మధుసూదన్ డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు వారు ప్రకటన విడుదల చేశారు. ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు రెగ్యులర్ డైట్, బిఎడ్ అభ్యర్థులతో సమానంగా టెట్ నిర్వహించడం సమం జసం కాదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యాభై సంవత్సరాల వయస్సు పైబడి, 2010కన్నా ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిలబస్ లో ఉన్న అసంబద్ధ అంశాలను తొలగించి ఆయా సబ్జెక్టుల మీదనే మాత్రమే పరీక్ష నిర్వహించాలని, గతంతో పోలిస్తే ఫీజు భారం ఐదు రెట్లు పెరిగినందున ఫీజును తగ్గించాలని, కామన్ క్వాలిఫయింగ్ మార్కులను నిర్దేశించాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామీణ ఆదర్శ వైద్యులు



కేసముద్రం, మార్చి 27, మేజర్ న్యూస్ (సూర్య): నెల్లికుదురు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన ఇనుగుర్తి గ్రామీణ వైద్యులు దొమ్మటి శ్రీనివాస్ కూతురు వివాహానికి గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నజీర్ అహ్మద్, కేసముద్రం మండల అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి పూర్ణకంటి భాస్కర్, కోశాధికారి చెన్నబోయిన యాకయ్య,ఇనుగుర్తి సీనియర్ వైద్యులు పి.వెంకటేశ్వర్లు అమృత హాస్పటల్ టి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 27, సూర్య న్యూస్: వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి రైస్ మిల్లర్లతో వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 2023 - 24 వానాకాలం సీఎంఆర్ లక్ష్యం 21 శాతంగా ఉందని పేర్కొన్నారు. అలాగే ఈ సీజన్లో 80,864 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి అయిందన్నారు. ఇందులో కస్టమ్ మిల్లింగ్ రైస్ 54,179 మెట్రిక్ టన్నులు కాగా 11,350 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తయిందని అన్నారు. మిగిలి ఉన్న ధాన్యం లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని మిల్లర్లను ఉద్దేశించి ఆదేశించారు. జిల్లాలో బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన రోజూ వారీ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. సీఎంఆర్ లక్ష్యాలపై ఎవరైనా మిల్లర్లు అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజా రాణి, సివిల్ సప్లైస్ మేనేజర్ డీఎం ప్రసాద్, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా, మిల్లు అధ్యక్షులు బెల్దే వెంకన్న, బజ్జూరి జయ హరి, శ్రీధర్, తదితర రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.




## ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహం

# కళా క్షేత్రం ఏర్పాటు చెయ్యాలి

**అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి విజ్ఞప్తి**

**మంచాల ఎల్లయ్య కన్వీనర్ గద్దర్ ఆలోచన ఐక్య వేదిక కమిటీ**

ఖిలా వరంగల్ మార్చ్ 27 మేజర్ న్యూస్ (సూర్య): గద్దర్ ఆలోచన ఐక్య వేదిక కమిటీ కన్వీనర్ మంచాల ఎల్లయ్య ఆధ్వర్యంలో అటవీ, దేవాదాయ శాఖ మంత్రి ని మర్యాద పూర్వకముగా కలవడం జరిగింది ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహం, గద్దర్ కళా క్షేత్రం మరియు పాఠ్య పుస్తకాలలో గద్దర్ జీవిత చరిత్ర ఏర్పాటు చెయ్యాలని కోరడం జరిగింది మంత్రి సానుకూలంగా స్పందించి కలెక్టర్, కమిషన్ కు చెప్పడం జరిగింది. గద్దర్ కళా క్షేత్రం,విగ్రహం పాఠ్య పుస్తకాలలో గద్దర్ జీవిత చరిత్ర పెట్టేలాగున చూస్తానని హామీ ఇచ్చారు.అనంతరం గద్దర్ ఆలోచన ఐక్య వేదిక కన్వీనర్ మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ గద్దర్ బ్రతికినంత కాలం ప్రజలకు సేవ చేస్తూ బ్రతికిన్నారు అని అన్నారు. తెలంగాణ ఉద్యమ గొంతుకగద్దర్ అని అన్నారు. ఆనాడు తెలంగాణ మాలిదశ ఉద్యమంలో తన ఆట పాటలతో ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు తన గానం తో ప్రజలలో చైతన్యని నింపిన గొప్ప ఉద్యమకారుడు గద్దర్ అని కొనియాడారు.ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని హనంకొండ హయగ్రీవచారి గ్రౌండ్ లో ప్రభుత్వ భూమి అయిన అవసరమైన స్థలాన్ని కేటాయించి గద్దర్ కళా క్షేత్రాని ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దర్ ఐక్యవేదిక కమిటీ కోకన్వీనర్ సుద్దాల నాగరాజు, ఐతే అనీల్, సోషల్ మీడియా కన్వీనర్ గజ్జ చందు, రామసుందర్ నగర్ భిక్షి శివ, దాసరి రమేష్, మొలుగురి యాకయ్య, రానా సాగర్, ఐతే అనీల్, దసరాపు అనీల్, శాగంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


గద్దర్ ఆలోచన ఐక్య వేదిక



# వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**బుద్ధారం గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఆర్డిఓ**

గణపురం మార్చి 27 మేజర్ న్యూస్ సూర్య: రానున్న వేసవి కాలంలో గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని డిఆర్డిఓ పి. నరేష్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని బుద్ధారం గ్రామ పంచాయతీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు గ్రామంలోని నీటి పనులపై అడిగి తెలుసుకున్నారు. లీకేజీలను ఎప్పటికప్పుడు రిపేర్ చేయాలని అన్నారు. ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులను, చేతిపంపులను పరిశీలించారు. అనంతరం నర్సరీని, పల్లె ప్రకృతి వనాలను సందర్శించారు. ఆయన వెంట ఎస్ బి ఎఫ్ కోఆర్డినేటర్ వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, టీ ఏ నవ్య తదితరులు ఉన్నారు.





# సెల్ ఫోన్ లోకంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**కాటారంలో నిద్రపోతున్న విద్యావ్యవస్థ**

**కొందరు ఉపాధ్యాయులు సరిగ్గా పాఠశాల సమయానికే రారు వచ్చిన సెల్ ఫోన్ లోకంలో ఉంటారు**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం**

కాటారం, మార్చ్ 27, మేజర్ సూర్య న్యూస్: కాయ కష్టం చేసుకునే పేద ప్రజలు తమ చెమటోడ్చి పనులు రూపేనా ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తుంటే ఆ పన్నులతో జీతాలు తీసుకుంటున్న బడిపంతుళ్ల విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేస్తూ సెల్ ఫోన్ లోకంలో కాలక్షేపం చేస్తూ విద్యార్థులకు పాఠాలు చెప్పలేకపోతున్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు భావితరాల పౌరులను ఎలా తయారు చేస్తారు. ఉపాధ్యాయులకు కావాల్సినన్ని సెలవులు , కావాల్సినంత జీతం ప్రభుత్వం చెల్లిస్తూ ఉన్న కానీ ఒళ్ళు వంచి పాఠాలు బోధించలేని ఉపాధ్యాయులు కొందరు ఉన్నారు. అందుకు ఉదాహరణ కాటారం మండలం ప్రతాపగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పనితీరు ఇలా ఉంది. విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన సమయంలో హ్యాపీగా పడుకొని సెల్ ఫోన్ చూస్తూ ఉపాధ్యాయుడు కాలక్షేపం చేస్తున్నాడు. ఈ విషయం సూర్య ప్రతినిధి పాఠశాలను సందర్శించగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. విద్యాశాఖ ఉన్నత అధికారులు ఏక ఉపాధ్యాయ పాఠశాలలపై కనీసం పర్యవేక్షించకుండా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థ గాడి తప్పుతుంది. ఇలాంటి ఉపాధ్యాయుల వల్ల బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పడుకొని సెల్ ఫోన్ తో కాలక్షేపం చేస్తున్న ఉపాధ్యాయునిపై విద్యాశాఖ ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టి సాధించి ఉపాధ్యాయునిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.





# వ్యర్థాలు నుండి ఆదాయం సమకూరే విధంగా మున్సిపాలిటీని తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 27 మేజర్ న్యూస్: వ్యర్థాలు నుండి ఆదాయం సమకూరే విధంగా మున్సిపాలిటీని తీర్చిదిద్దాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం ఆయన భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ లో మంచినీటి సరఫరా, ఇంటి పన్నులు వసూళ్లు, ఇంటింటి నుంచి వ్యర్థాలు సేకరణ తదితర అంశాలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరాపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరణకు తక్షణమే మున్సిపల్ కార్యాలయంలో ఫోన్ నంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ లోని మంచి నీటి వాల్స్ రిపోర్టు, బోర్ వెల్స్ మ్యాపింగ్, ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా అంశాలపై నివేదిక అందజేయాలని అన్నారు. ఎక్కడైనా మంచినీటి సమస్య వస్తే ప్రత్యామ్నాయంగా ప్రైవేట్ బోర్వెల్స్





ద్వారా నీటి సరఫరా చేయు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ప్రతి రోజు వార్డుల్లో పర్యటిస్తూ ఐదు మంది ద్వారా మంచినీటి సరఫరా పై ఫీడ్ బ్యాక్ అందజేయాలని ఆయన సూచించారు. డ్రైన్లలో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగించి పరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల మురుగునీటి నిల్వ ఉంటుందని, తద్వారా దోమలు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. డ్రైనేజీల ఆక్రమణను అరికట్టాలని, డ్రైనేజీలపై నిర్మాణాలను తొలగించేందుకు సంబంధిత యజమాలకు నోటీసు జారీ చేయాలని పేర్కొన్నారు. అయినప్పటికీ తొలగించకపోతే మున్సిపాలిటీ ద్వారా తొలగించి అందుకు అయిన వ్యయాన్ని వసూలు చేయాలని అన్నారు. మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు వార్డుల వారిగా చేపట్టిన నూతన నిర్మాణాలు, వెంచర్లపై నివేదికలు అందచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, డిఈ త్రినాథ్, ఎఈ మానస, మేనేజర్ స్వామి, డిపిఓ సునీల్, ఆర్ ఐ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకం




## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య..

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 27 మేజర్ న్యూస్ (సూర్య)పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే, హన్మకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యారాణి లతో కలిసి సార్వత్రిక ఎన్నికలకు నియమించిన ఆయా విభాగాల నోడల్ అధికారుల తో కలెక్టర్ సమావేశం నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సిబ్బంది నిర్వహణ, శిక్షణ, మెటీరియల్, రవాణా, స్వీప్, శాంతి భద్రతలు, ఈ వి ఎం ల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియామావళి, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, ఈటీబీపీఎస్, వ్యయ పర్యవేక్షణ, ఓటర్ల జాబితా, మీడియా మేనేజ్మెంట్, ఎంసీఎంసీ, సోషల్ మీడియా యూనిట్లు, కాంప్లెయింట్, మానిటరింగ్ సెల్, 1950 కాల్ సెంటర్ల నిర్వహణ, తదితర విభాగాల నోడల్ అధికారులకు ఎన్నికల కోడ్ సమయంలో నిర్వహించాల్సిన విధులపై కూలంకషంగా వివరించారు. జిల్లా నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంటు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు విధులను నిర్వహించాలని , ఆయా విభాగాల జిల్లా నోడల్ అధికారులు పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసంబ్లీ సెగ్మెంట్ల సిబ్బంది సమన్వయంతో నివేదికలు సేకరించి సమగ్ర నివేదికలను నిర్దేశిత కాలంలో తప్పని సరిగా పంపాలని, ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగి ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకొనుటకు గాను ఫారం 12 సమర్పించేలా చర్యలు



తీసుకోవాలని అన్నారు.పోలింగ్ బూత్ ల వద్ద కనీస మౌలిక వసతులు, అవసరమైన రాంపులను, వేసవి దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, నీడ, వంటి ఇతర సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మొదటి రాండమైజేషన్ పూర్తయినందున పి.ఓ, ఏ.పీ.ఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల సామాగ్రికి సంబంధించి ఎప్పటి కప్పుడు రాష్ట్రస్థాయి నోడల్ అధికారులతో సంప్రదింపులు చేస్తూ ఎన్నికల సామాగ్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించడం, సి- విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని సంబంధిత అధికారికి ఆదేశించారు.ఈ సమావేశంలో డిసిపి రవీందర్, డి ఆర్ ఓ లు శ్రీనివాస్, గణేష్, ఆర్డీఓ లు దత్తు, కృష్ణవేణి, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, ఎన్నికల పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్ స్వాగతం

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 27 (మేజర్ న్యూస్) : జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో త్రాగునీటి ఎద్దడి సమస్య పరిశీలనకు పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా బుధవారం జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ కలెక్టరేట్ కార్యాలయంలో స్వాగతం పలికారు. శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతమూర్తుల ప్రతిమ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తనియాకు అందజేశారు.

# బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీగా శనిగరపు రాజు నియామకం



హనుమకొండ టౌన్, మార్చి 27, మేజర్ న్యూస్ : హన్మకొండ జిల్లా నడికుడ మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు రాజు ను వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ గా బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ నియమించినట్లు శనగరపు రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా శనిగరపు రాజు మాట్లాడుతూ పార్లమెంట్ బాధ్యతను స్వీకరిస్తూ రాష్ట్ర అధ్యక్షులు తన మీద నమ్మకం తో పార్లమెంట్ బాధ్యతను ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని గెలుపు దిశగా తీసుకెళ్తూ ఈ బహుజన రాజ్యాధికార పోరాటంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి నాయకత్వంలో భారత రాజ్యాంగ రక్షణ పోరాటంలో భాగస్వామ్యమవుతున్నందుకు గర్వపడుతున్నానన్నారు. తన నియామకానికి సహకరించి వెన్నంటి ఉండి బలపరిచిన రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ నాయకులకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా మరోసారి ఆర్కే

## భార్ అధ్యక్షులుగా కల్వకొలను.. ప్రవీణ్ రాజ్



తొర్రూర్ మార్చ్ 27 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా మరోసారి ప్రముఖ న్యాయవాది ఘనపురం .రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. బుధవారం జరిగిన బార్ అసోసియేషన్ఎన్నికలలో అధ్యక్షులుగా కల్వకొలను. ప్రవీణ్ రాజ్,, ఉపాధ్యక్షులుగా ₹అలువాల .శ్రీశైలం,,ట్రేసరర్ గా తొనుకునూరి .సైదులు,, జాయింట్ సెక్రటరీగా తాటికొండ కృపావతి, స్పోర్ట్ , సాంస్క ృతిక,సెక్రటరీగా మాదగాని .నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా విజయ, బొౖరా కుమార్ లు ఈ దఫా ఆఫీసు బియరర్లు గా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలలో అధికారులుగా రావుల రఘురామ్ రెడ్డి, వల్లపు. ఐలోని, వ్యవహరించి అభ్యర్థులను ప్రకటించారు, ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బార్ సభ్యుల సంక్షేమానికి, పౌరహక్కుల రక్షణకు పాటుపడుతూ తొర్రూర్ కోర్టు పరిధి ప్రజలకు విలువలతో కూడిన న్యాయ సేవలను అందిస్తామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమములో సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న,వల్లపు మహేష్,వల్లపు. మధుసూదన్, పొడకంటి యాకాంబరం, మైలాపాక. అశోక్,,దరావత్ నగేష్, లింగాల శ్రీనివాస్, బానొత్ లాలు, జెల్ల .భాస్కర్, జనార్ధన్, యాకేందర్, నర్కుటి .గోపాల్, గంపల .ప్రవీణ్, బాశిపంగు. వెంకటేశ్వర్లు, క్లర్కులు తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు న్యాయం చేయాలి

### ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 27 మేజర్ న్యూస్: బాధితులకు న్యాయం చేసే క్రమంలో భాగంగాప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లా పరిధిలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ ఐ లతో ఎస్పి కిరణ్ ఖరె నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా పోలీస్స్టేషన్లలో నమోదైన గ్రేవ్ కేసులను పరిశీలించారు. ఆయా కేసులకు సంబంధించి అధికారులు సేకరిస్తున్న అధారాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలన్నారుపాత నేరస్తులు, సమస్యాత్మక వ్యక్తులు, రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మద్యం, నగదు అక్రమ రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్పోస్టుల్లో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎవరైనా సరైన ఆధారాలు లేకుండా రూ50 వేలకు మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే, ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని ఎస్పి హెచ్చరించారు.దొంగతనం కేసుల విచారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నేరస్తులను పట్టుకోవాలని, సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు ఏ. సంపత్ రావు, జి. రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిసిఆర్బి, ఎస్బి ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, వసంత్ కుమార్, భూపాలపల్లి, కాటారం చిట్యాల, మహాదేవ్ పూర్, సిఐలు నరేష్ కుమార్, నాగార్జున రావు, మల్లేష్ , రాజేశ్వర్ రావు, జిల్లా పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

### రామ సురేందర్ నగర్ (జక్కలోద్ది) కాలనీ వాసులకు

# మౌలిక వసతులు కల్పించాలి



### మంత్రి కొండా సురేఖను కలిసిన జక్కలొద్ది కాలనీ ప్రజలు

ఖిలా వరంగల్ మార్చ్ 27 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల్ రామ సురేందర్ నగర్ (జక్కలోద్ది )గ్రామం లో గుడిసె వాసులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, వాటిని పరిష్కరించాలని అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని కాలనీవాసులు మర్యాద పూర్వకముగా కలసి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.మంత్రి సానుకూలంగా స్పందించి రామ సురేందర్ నగర్ కాలనీ వాసులకు మౌలిక వసతులు కల్పించి అందరికి పట్టాలు అందజేస్తామన్నారు. ఇంటి నిర్మాణ పనులు కలెక్టర్ ఆధ్వర్యంలో పరిశీలించి అందరికి ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు .మంత్రి ముందు కనీస వసతులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని రామ సురేందర్ నగర్ జక్కలోద్ది గుడిసె వాసూలు బోరున ఏడ్చేశారు వెంటనే మంత్రి, స్పందించి పనుల మౌలిక వసతులు పురోగతిపై , అధికారులను అడిగి తెలుసుకుని వెంటనే మీకు వసతులు కల్పించే విదంగా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మన గుడిసె కాలనీ, అంతర్గత రోడ్లు, డ్రైన్లు, నిర్మించాలని కోరిని వెంటనే చేస్తానని హామీ ఇచ్చినందుకు గుడిసె వాసులు ఆనందం వ్యక్తం చేసారు . కొత్త కాలనీలో అనేక మౌలిక వసతులు కల్పించి మమ్మల్ని ఆదుకోవాలి మంత్రి ని కోరారు. తాగునీటి సరఫరా, ఇతర సదుపాయాలు కల్పింస్తామన్నారు.ఈ సందర్భంగా కొండా మురళి మాట్లాడుతూ కాలనీవాసుల సమస్యలు పరిష్కరిస్తమని ఎవరు అధైర్యపడకూడదని మీకు



మేమున్నాం అని హామీ ఇచ్చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇందిరమ్మ పతకం క్రింద ఇంటి నిర్మాణం చేపట్టి ప్రతి ఒక్కరికి సొంతింటి కల సాకారం చేసుకునేల చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రామ సురేందర్ నగర్ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు, సెక్రటరీ గజ్జ చందు, కొత్తూరు అనీల్ బక్కి శివ దాసరపు అనీల్ శాగంటి ప్రభాకర్, ఇస్సంపెల్లి సతీష్, దీపక్, రావణ్, అశోక్, చారి కోమల, ప్రవళిక రేవతి రత్న అనూష బి2 అనూష, ప్రమీల సవిత కూన రాధికా,మరిగిద్దె లావణ్య, నిమ్మల లావణ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై అవగాహన

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 27 ,మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సెక్టార్ అధికారులు ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎంల) పనితీరుపై బుధవారం సాయంత్రం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సెక్టార్ అధికారులకు పోలింగ్ తేదీన ఈవీఎంల పనితీరు, ఏ విధంగా నిర్వహించాలనే వివిధ అంశాలపై నిపుణులు





అవగాహన కల్పించారు. పోలింగ్ రోజున మాక్ పోల్ మొదలుకొని పోలింగ్ అనంతరం సెక్టార్ అధికారులు నిర్వర్తించే విధులను గురించి ట్రైనర్లు అవగాహన కల్పించారు. సెక్టార్ అధికారులకు మోడల్ ఈవీఎంలతో వాటి పనితీరు గురించి ప్రత్యక్ష అవగాహనను కల్పించారు. కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, మాస్టర్ ట్రైనర్లు భాస్కర్ రెడ్డి, రవి, రాంబాబు, పృధ్వీ, శివకోటి, శ్రీధర్, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



